PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

మంగళవారం 13-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 133 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# 1000 ఏళ్ల తర్వాత కూడా

## ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ



- గత ప్రభుత్వాలు బానిస మనస్తత్వంతో సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు మరియు దాని ప్రాముఖ్యతను విస్మరించడానికి ప్రయత్నించాయని ప్రధాని విమర్శించారు.
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.
- భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ క్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు.
- విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేసినప్పటికీ, 1000 ఏళ్ల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉండటం భారత దేశ స్ఫూర్తికి మరియు దృఢసంకల్పానికి నిదర్శనమని చెప్పారు.

ఇంటర్నెట్‌డెస్క్: సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని మోదీ అన్నారు. బానిస మనస్తత్వంతో దాని ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని విమర్శించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ధ్వజమెత్తారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

సోమనాథ్ పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేశారని ప్రధాని అన్నారు. ఈ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. 1000 సంవత్సరాల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారత దేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతోందని వెల్లడించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్.. భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఆ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొనడం ఒక గొప్ప జ్ఞాపకమన్నారు. పేజి 2లో ▶

## ఏదో ఒక రోజు కేరళలో అధికారంలోకి వస్తాం: అమిత్ షా



ఏదో ఒక రోజు భాజపాకు చెందిన నేత కేరళకు సీఎం అవుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. భాజపాకు తిరువనంతపురం కీలక మైలురాయని అభివర్ణించారు. పేజి 2లో ▶

## ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్..



2లో

భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ఒక్కసారిగా పెరిగిన రద్దీ



2లో

## అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వుల పాలు: యనమల



అమరావతి: రాజధాని అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వులపాలవుతున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగంలో క్యాపిటల్ అనే పదం లేదనడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శమని చెప్పారు. ఈ మేరకు యనమల ఓ ప్రకటన విడుదల చేశారు. "రాజధానిపై వేర్వేరు మాటలు చెప్పడం.. జగన్ గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రపంచంలోని అనేక రాజధానులు నదీతీరాల పక్కనే ఉన్నాయి. అమరావతి అభివృద్ధి చెందకూడదనేదే జగన్ వ్యాఖ్యల ఉద్దేశం. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనే లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది" అని యనమల పేర్కొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి లేఖలు

హైదరాబాద్: రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలు రాశారు. వాటిని విద్యుత్ అధికారులు స్వయంగా వెళ్లి వినియోగదారులకు అందజేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు.. విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, డిప్యూటీ సీఎం సందేశంతో కూడిన లేఖలను గృహజ్యోతి లబ్ధిదారులు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అందజేస్తున్నారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్‌తో వ్యక్తిగతంగా ప్రస్తావిస్తూ రాసిన ఈ లేఖలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు స్వయంగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు.



## శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది: హరీశ్‌రావు



హైదరాబాద్: సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టు మొట్టికాయలు వేసినా సర్కారు తీరు మారలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. థియేటర్లలో కంటే సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని వ్యాఖ్యానించారు. సినిమాటోగ్రఫీ మంత్రికి తెలియకుండానే ధరల పెంపు జీవో ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిదని ఎద్దేవా చేశారు. నచ్చిన వారి సినిమాల టికెట్ల ధరల పెంపునకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించారు.

## అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు.



2లో

## పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత..

'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' టైటిల్



2లో

సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత సాధించారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యులైన ఆయన.. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు.

# పోలవరం - నల్లమలసాగర్‌పై

## సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష

- లీగల్ టీమ్‌కు దిశానిర్దేశం: సోమవారం సుప్రీం కోర్టులో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి లీగల్ టీమ్‌కు సూచించారు.
- పాల్గొన్న అధికారులు: ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి మరియు అంతర్రాష్ట్ర సాగునీటి విభాగం ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.
- రికార్డుల సమర్పణ: కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే లీగల్ టీమ్‌కు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.




2లో

# సంపాదకీయం

## అమరావతిపై అవే కుట్రలు

'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే సచివాలయం'... అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అన్న మాట ఇది. 'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాష్ట్ర రాజధాని అవుతుంది' ముఖ్యమంత్రిగానూ, మాజీ అయ్యాకా జగన్మోహన్ రెడ్డి అన్న మాట, అంటున్న మాట ఇదే! కేసీఆర్--జగన్‌ల మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నాయి. అందుకే కాబోలు ఇద్దరి మధ్య విడదీయలేని బంధం ఏర్పడింది. అదే సమయంలో ఆలోచనలు కూడా అదే విధంగా సాగుతున్నాయి. ఇరువురికీ మొదటి నుంచి ఉమ్మడి శత్రువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కనుక వారు ఒకే దృక్పథంతో వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి సచివాలయానికి వెళ్లడం నామోషీగా కేసీఆర్ భావించగా, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానే అవసరం లేదని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వారందరూ విధుల నిర్వహణకు సచివాలయానికి వెళ్లేవారు. మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే విధానాన్ని అనుసరించారు. కేసీఆర్ ఒక్కరే సచివాలయం ఉనికిని గుర్తించడానికి ఇష్టపడలేదు. 'ప్రగతి భవన్' పేరిట ఖరీదైన భవనాన్ని నిర్మించుకొని అక్కడే నివాసం--కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అధికారిక సమావేశాలు, మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. పాత సచివాలయ భవనాలను కూలగొట్టి ఆర్భాటంగా నూతన సచివాలయ భవనాన్ని నిర్మించినప్పటికీ అక్కడికి కూడా వెళ్లలేదు ఇలాంటి పోకడల వల్లనే రెండేళ్ల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారు. 1989కి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ తరచూ గండిపేట వద్ద నిర్మించుకున్న ఆశ్రమానికి వెళ్లేవారు. అప్పుడు దానిపై విమర్శలు వచ్చాయి. 2023 ఎన్నికలకు ముందు కేసీఆర్ కూడా ప్రగతి భవన్‌లో ఉండకుండా తన ఫాం హౌస్‌లో ఎక్కువగా గడిపేవారు. ఇలాంటి చర్యల వల్ల ఇరువురూ అధికారం కోల్పోయారు. ఇప్పుడు జగన్ రెడ్డి విషయానికి వద్దాం! 'ఏ రాష్ట్రానికైనా రాజధాని అవసరమా? రాజధాని అన్న పదం రాజ్యాంగంలో ఎక్కడుంది?' అని ఆయన తాజాగా ప్రశ్నిస్తున్నారు. అమరావతిని 'సోకాల్డ్' రాజధాని అని ఎద్దేవా చేశారు. విజయవాడ--గుంటూరు మధ్య కాకుండా నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడమేమిటని ప్రశ్నించారు. రాజ్యాంగంలో రాజధాని అన్న పదం ఉందా? లేదా? అన్న విషయం పక్కన పెడితే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాజధాని అన్న పదం ఉంది కదా? ప్రపంచంలో రాజధాని లేని దేశం ఏదైనా ఉందా? మన దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందా? ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఉత్తరాఖండ్ వంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు కూడా రాజధానులు ఉన్నాయి కదా? ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే రాజధాని అవసరం లేదని జగన్ రెడ్డి ఎందుకు భావిస్తున్నారో తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని ప్రకటించారు. అది కార్యరూపం దాల్చక ముందే అధికారం కోల్పోయారు. తమ పార్టీ విధానం మూడు రాజధానులు అని ప్రకటించడంలో తప్పులేదు. 2019కి ముందు అసెంబ్లీ సాక్షిగా తాను కూడా బలపరిచిన అమరావతిపై ఆయనకు అంత ద్వేషం, పగ, అసూయ ఎందుకో? అన్నదే అంతు చిక్కని ప్రశ్న! రాజధాని అమరావతిపై తన మనసులోని ద్వేషాన్ని ఆయన గురువారం నాడు మరోమారు వెళ్లగక్కారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టబోతోందన్న వార్తలు వస్తున్నాయి. బహుశా ఈ కారణంగా సదరు బిల్లును అడ్డుకోవడానికి... సందర్భం కాకపోయినా జగన్ రెడ్డి అమరావతిని వ్యతిరేకిస్తూ మాట్లాడి ఉండవచ్చు. రాష్ట్రం విడిపోయి పదకొండున్నర సంవత్సరాలు అయింది. ఇప్పటికీ రాజధాని విషయమై వివాదం కొనసాగడాన్ని మించిన విషాదం ఏముంటుంది?

**నదులూ... నాగరికత..**

రివర్ బేసిన్‌లో, అంటే నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటి? అని జగన్ రెడ్డి తాజాగా ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉంది. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్టు రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా? ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో ఉదాహరణలు. నదుల వెంటే నాగరికత పరిఢవిల్లిన విషయం జగన్ రెడ్డికి తెలియదా? ప్రజలు ఎడారులను నివాస ప్రాంతాలుగా ఎంచుకోరు కదా? నీరున్న చోటే నివాసాలు ఏర్పాటు చేసుకుంటారు. వ్యవసాయం చేస్తుంటారు. ఎడారి దేశాలు కూడా డీ శాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని నీటి అవసరాలు తీర్చుకుంటున్నాయి కదా! తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా? ఇంతెందుకు, గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా? మూసీ నది ఇప్పుడు మురికి కూపంగా మారి ఉండవచ్చునుగానీ, ఒకప్పుడు ఆ నదికి వరదలు వచ్చేవి కదా? మూసీ ప్రక్షాళనకు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది కదా?

**జగన్ రెడ్డి.. నాడూ నేడూ**

అమరావతి గురించి ఇప్పుడు అవాకులు చెవాకులు పేలుతున్న జగన్ రెడ్డి 2019కి ముందు ఏం చెప్పారో ఒకసారి గుర్తుచేసుకుందాం. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని చెప్పలేదా? రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పలేదా? అదే పెద్దమనిషి 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేయడమే కాకుండా మూడు రాజధానుల అంశాన్ని తెర మీదకు తెచ్చారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితో పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. అమరావతి విషయంలో ఆయన బాధ ఏమిటో తెలియదు. అమరావతి ప్రాంతంలో ఇప్పుడు ఒక్క కులానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నారని అనుకుందాం. అక్కడ రాజధాని ఏర్పడితే ఇప్పుడు హైదరాబాద్‌లో వలె దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగాలు, వ్యాపారాలకోసం వచ్చి స్థిరపడిపోతారు. అప్పుడు భూమి పుత్రులు మైనారిటీలు అయిపోతారు. భూమి కూడా చేతులు మారుతుంది. ఒకప్పుడు హైదరాబాద్‌లో అధిక శాతం భూమి ముస్లింల ఆధీనంలో ఉండేది. హైదరాబాద్ విస్తరణతోపాటు భూమి కూడా చేతులు మారింది. ఇంకా చెప్పాలంటే, హైదరాబాద్‌లోని భూమి పుత్రులు అస్తిత్వం కోసం పోరాడాల్సిన పరిస్థితి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే ధనికులయ్యారు. ముస్లింలు సంఖ్యాపరంగా గణనీయంగా ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిపోయారు. ఇప్పుడు హైదరాబాద్ అసలు సిసలైన కాస్మోపాలిటన్ నగరం. ఈ కారణంగానే హైదరాబాద్‌లో మత కలహాలు కూడా మటుమాయమయ్యాయి. హైదరాబాద్‌కు ఇప్పుడు ఉన్న విశిష్టత దక్షిణాదిన మరే నగరానికీ లేదు. అంతా సవ్యంగా సాగితే అమరావతి కూడా హైదరాబాద్ అంత కాకపోయినా ఒక పెద్ద నగరంగా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు కులాల కుంపట్లు కూడా ఆరిపోతాయి. సంకుచిత భావజాలం కూడా నశిస్తుంది. బయటి ప్రాంతాల వారి సంఖ్య పెరిగే కొద్దీ స్థానికుల ఆధిపత్యం పోతుంది. జగన్ రెడ్డి ద్వేషించే ఆ కులం వారి ఆధిపత్యం కూడా పోతుంది. అభివృద్ధితో పాటు సామాజికంగా వచ్చే మార్పులు ఏమిటో జగన్ రెడ్డికి తెలియవా? అయినా ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంత సంకుచితంగా ఎలా వ్యవహరించగలరన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంటోంది. స్థానిక విలేకరులతో మాట్లాడిన తర్వాత జగన్ రెడ్డి జాతీయ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా ఆంగ్లంలో మాట్లాడారు. అంటే, తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని ఢిల్లీ స్థాయిలో చెప్పాలన్నది ఆయన ఉద్దేశం. రివర్ బేసిన్‌లో రాజధాని నిర్మించకుండా అవసరమైతే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కూడా ఆయన అన్నారు. దీన్నిబట్టి అమరావతి నిర్మాణాన్ని ఏదో ఒక విధంగా అడ్డుకోవాలన్న కృతనిశ్చయంతో ఆయన ఉన్నట్టు అర్థమవుతోంది. అసూయా ద్వేషాలు ఎంతటి వారినైనా దహించి వేస్తాయి.

బహిరంగంగా చెప్పుకోలేని కారణాలతో జగన్ రెడ్డి అంతర్గతంగా దహించుకుపోతున్నారు. అందుకే రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించకుండా అడ్డుకొనే ప్రయత్నాలకు తెర లేపారు. అందులో భాగంగానే రివర్ బేసిన్ అనే వాదాన్ని తెరమీదకు తెచ్చారు.

## అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు.

## పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత..

మొదటి పేజీ తరువాయి

మూడు దశాబ్దాలకు పైగా సాగించిన సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. కరాటే, యుద్ధకళల పట్ల ఆసక్తి కలిగిన పవన్.. చెన్నైలో ఉండగానే కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేశారు. శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి వాటిని అనుసరించారు. పలు సినిమాల్లో మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు, ప్రజాదరణ తీసుకొచ్చారు.

జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదో డాన్) పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదు అందించింది. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మాదీ మార్గదర్శకత్వంలో పవన్‌కల్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం పొందారు. సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రాలను అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రీకరణ పూర్తయింది. హరీశ్ శంకర్ దర్శకుడు. శ్రీలీల కథనాయిక. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా చేసేందుకు పవన్‌కల్యాణ్ సిద్ధమవుతున్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన ప్రకటన కూడా వెలువడింది.

## సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించం: తలసాని



హైదరాబాద్: సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించేది లేదని.. కార్పొరేషన్‌తో పాటు జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "ఈ నెల 17న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని నిర్ణయించాం. సికింద్రాబాద్‌లో రైల్‌రోకో, బంద్‌లు నిర్వహిస్తాం. నిరవధిక దీక్షలు, అవసరమైతే ఆమరణ దీక్ష చేస్తాం. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బకొట్టే కుట్ర జరుగుతోంది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా ఉంది. మేయర్‌కి కూడా తెలియకుండా డివిజన్లు విభజించారు" అని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.

## గోదావరి జిల్లాలను తలపించేలా విజయవాడలో పందేల బరులు



విజయవాడ: మూడు రోజులపాటు జరిగే సంక్రాంతి పండగ వచ్చిందంటే ఆ సందడే వేరు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో ముందుగానే సంక్రాంతి పండగ సందడి కనిపిస్తోంది. గోదావరి జిల్లాలను తలపించేలా నగర శివారులో పందేల బరులు సిద్ధమవుతున్నాయి. వేలమంది పందేలను వీక్షించేలా భారీఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధాన రహదార్లకు సమీపంలోని తోటలు, ఖాళీ లేఅవుట్లలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిళలు, చిన్నారులు ఇళ్ల వద్ద పండగ జరుపుకొంటే.. పురుషులు కోడి పందేలు, పొట్టేల పందేల కోసం వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. చట్ట సమ్మతం కానప్పటికీ తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ పండగ చేసుకోవడం అలవాటుగా మారింది. దీంతో.. కోడి పందేలు, పొట్టేల పందేల బరులను సిద్ధం చేస్తున్నారు. భారీ బరుల్లో ఒకేసారి 4, 5వేల మంది కూర్చునేలా వేదికను సిద్ధం చేస్తున్నారు. నిర్వాహకులు జారీ చేసిన టోకెన్లు ఉన్నవారినే లోపలికి అనుమతిస్తారు. వారికే శీతల పానియాలు, భోజనాలు అందించనున్నారు. కోడిపందేల బరులతోపాటు ఎగ్జిబిషన్లు, మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారుల కోసం జెయింట్ వీల్స్ వంటివి పెడుతున్నారు. పిండివంటలతో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. క్రీడా మైదానం మాదిరిగా కుర్చీలతో గ్యాలరీలను ఏర్పాటు చేసి వేదికను అందంగా తీర్చిదిద్దుతున్నారు. రంగురంగుల అలంకరణలతో బరులు కొత్త హంగులు

## 1000 ఏళ్ల తర్వాత కూడా ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఆలయంపై దాడికి వెయ్యేళ్లయిన సందర్భంగా ప్రధాని మోదీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాసిన సంగతి తెలిసిందే. పుణ్యక్షేత్రంపై గజనీ మహమ్మద్ క్రూర, హింసాత్మక దండయాత్ర చేసింది 1026 జనవరిలోనేనని, ఆలయ పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయంలో భక్తులకు మళ్లీ దర్శనభాగ్యం కలిగిందని అందులో పేర్కొన్నారు. దాడి ప్రయత్నం జరిగిన ప్రతిసారీ ఆలయాన్ని కాపాడుకునేందుకు ప్రజలు దృఢంగా అడ్డుపడ్డారని, కొందరు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేసుకున్నారు.

## పోలవరం - నల్లమలసాగర్‌పై సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష

మొదటి పేజీ తరువాయి

అమరావతి: పోలవరం - నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి నిమ్మల.. లీగల్ టీమ్‌కు సూచించారు.కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఏటా వృథగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని తెలిపారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔణు) అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందని రామానాయుడు స్పష్టం చేశారు. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో.. ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చన్నారు. వృథగా సముద్రంలోకి పోతున్న నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని తేల్చి చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. డీపీఆర్‌కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమే అని తెలిపారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేశారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ఒక్కసారిగా పెరిగిన రద్దీ

మొదటి పేజీ తరువాయి

చౌటుప్పల్ గ్రామీణం: సంక్రాంతికి వెళ్లే వాహనాలతో హైదరాబాద్-విజయవాడ హైవేపై రద్దీ కొనసాగుతోంది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వేకువజాము నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎక్కువ టోల్ బూత్‌లను ఓపెన్ చేశారు. కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు 70వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఇవాళ రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు. టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద పెట్రోలింగ్ వాహనం, క్రేన్, అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. మరోవైపు హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలతో ఏపీలోని నందిగామ వద్ద ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండటంతో వైజంక్షన్ వద్ద రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

ఇటీవల తిరువనంతపురం నగరపాలక ఎన్నికల్లో 50 స్థానాలతో భాజపా విజయభేరి మోగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడ ప్రతినిధులను కలిసి.. కేరళ అభివృద్ధికి తమ పార్టీ అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలపై షా ప్రసంగించారు. "ఈ విజయంతో మన లక్ష్య సాధనకు ఓ ముందడుగు పడింది. మన పార్టీకి చెందిన వ్యక్తి ఏదో ఒక రోజు సీఎం అవ్వడం ఖాయం. కేరళను పూర్తిగా అభివృద్ధి చేయడంతో పాటు జాతి వ్యతిరేకుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటం ఎన్డీయే నేతృత్వంలోనే జరుగుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడం ప్రధాని మోదీ ఆశయం. అది కేరళ అభివృద్ధితోనే సాధ్యమవుతుంది' అని అమిత్ షా ఉద్ఘాటించారు. అలానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గుతోందని, మరోవైపు దేశంలో కాంగ్రెస్ కూడా కనుమరుగవుతుందన్నారు.

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ఎదురుదెబ్బ తగిలింది. 101 వార్డుల్లో ఎల్డీఎఫ్ 29 గెలువగా, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాలు గెలిచి విజయం సాధించింది.

## ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్..

మొదటి పేజీ తరువాయి


భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట. తన రోజూవారీ కార్యకలాపాల్లో వాటికి చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు.

"నేను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే. ఫోన్ కూడా వాడను. కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాను. అది కూడా అవసరం అనుకుంటేనే. అవి రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటాను. కమ్యూనికేషన్‌కు చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ప్రజలకు తెలియనివి ఎన్నో ఉన్నాయి. వాటిని కూడా పరిచయం చేయాలి" అని ఢోబాల్ సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

ఈ అలవాటును విడిచిపెట్టొద్దు

1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ఢోబాల్.. 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు. ఆ అవార్డు అందుకున్న పిన్నవయస్కుడైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. వాటిల్లో 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ ఉన్నాయి.

## మద్యం మత్తులో డ్రైవర్.. విజయవాడలో కారు బీభత్సం..



భవానీపురం(విజయవాడ): నగరంలోని భవానీపురం బొబ్బూరి గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ ప్రాంగణంలో కారు బీభత్సం సృష్టించింది. రాజరాజేశ్వరి పేటకు చెందిన ఓ యూట్యూబర్ మద్యం మత్తులో కారు నడిపి ముగ్గురిని ఢీకొట్టాడు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్ కారు ఆపకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. గాయపడిన వారిలో ఓ బాలుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం.

# లింగారెడ్డిపల్లి అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎల్లప్పుడూ 1వ వార్డుకు ఎమ్మెల్యే హరీష్ రావు గారి సహకారం ఉంటుంది,
- మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల - రాజనర్సు

మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి



సిద్దిపేట పట్టణం ఒకటవ వార్డు (లింగారెడ్డిపల్లి)లో అంబేద్కర్ భవన్ మరియు చౌడలమ్మ, బీరప్ప ఆలయ భవన్లను మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల - రాజనర్సు గారు వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, స్థానిక కౌన్సిలర్ రెడ్డి విజేందర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించడం జరిగింది,అనంతరం వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్ విజేందర్ రెడ్డి గార్లతో కలిసి మాట్లాడుతూ వార్డుల్లో దాదాపుగా అన్ని కులాలకు కుల సంఘ భవనాలను నిర్మింపజేసమని, దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు, వారంలోగా వార్డులోని ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తామని తెలిపారు, అలాగే తుమ్మలకుంట చెరువు నుండి చింతల చెరువు వరకు కనెక్టువిటి కాలువకు 22 లక్షల రూపాయలు మంజూరీ చేసి భూమిపూజ చేశామని, మరికొద్ది రోజుల్లో తుమ్మలకుంట జాలు నీటి వల్ల వ్యవసాయ భూములకు, రైతులకు జరిగే నష్టాన్ని పరిష్కరిస్తామని తెలిపారు, అదేవిధంగా చింతలచెరువు వద్దగల స్మశానవాటికలో మొరం పోయించి చదును చేస్తామని తెలిపారు, బీరప్ప గుడి కాంపౌండ్ వాల్ కు 5 లక్షల మంజూరు, రాజ కాలనిలో ఇండ్ల పై నుండి ఉన్నటువంటి 11 విద్యుత్ వైర్లను తొలగించేందుకు 4 లక్షల రూపాయలు మంజూరీ చేశామని, త్వరలోనే ఆ సమస్య కూడ పరిష్కారం అవుతుందని తెలిపారు,గౌరవ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే హరీష్ రావు గారి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ పక్షాన అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు, అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మధ్యంతరాన ఆగిపోయిన సిద్దిపేట - ఇల్లంతకుంట రహదారి పనులు త్వరగతిన ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు,పోతుల హాసినిని అభినందించిన మున్సిపల్ చైర్మన్ 1వ వార్డుకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు పోతుల మహేష్ గారి కూతురు పోతుల హాసిని విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ - 15 క్రికెట్ (మహిళ) జట్టుకు ఎంపిక అవడంపట్ల మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల - రాజనర్సు గారు హాసినిని శాలువతో సత్కరించారు, హాసినిని ప్రోత్సహిస్తున్న వారి తండ్రి మహేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షులు రాయవేని ప్రశాంత్, మాజీ సర్పంచ్ లు గడ్డం లక్ష్మీ, బొండ్ల రామస్వామి, మాజీ ఎంపీటీసీలు కదుర్ల బాలయ్య, బండి రంగయ్య, బందారుపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు పోతుల మహేష్, మెరుగు మహేష్, బోనాల ఉప్పలయ్య, పోచమ్మగారి శ్రీనివాస్ రెడ్డి, మెరుగు మాధవ్, సామలేటి అశోక్, పోతుల మోహన్, పోతుల నరేష్, తప్పటి రమేష్, మద్దెల శ్రావణ్, మద్దెల లక్ష్మీ గార్లతో పాటు మాల కుల పెద్దలు, గొల్ల, కుర్మ కుల పెద్దలు, సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు వేసిన..మున్సిపల్ చైర్పర్సన్

- కన్నుల పండుగగా.. సంక్రాంతి ముగ్గులు..అంబరాన్నిశీటిన సంబరాలు
- ప్రజల జీవితంలో సంక్రాంతి పండగ నిత్యం కాంతులు విరిసిల్లాలి
- బహుమతులు అందజేసిన చేసిన మున్సిపల్ చైర్పర్సన్

మేకార్తి దినపత్రిక జనవరి12 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం సిద్దిపేటలోని సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ 24వ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల సంబరాలు అంబరానంటాయి.ఉదయం ఎనమిది గంటల నుంచి వార్డులో కలియతిరుగుతూ మహిళలు వేసినటువంటి ముగ్గులను జెడ్పి మాజీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు గారితో కలిసి ప్రత్యేక్షంగా పరిశీలించిన సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు .కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు స్వయంగా ముగ్గులు వేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే మహిళలకు గుర్తుకు వచ్చేది ముగ్గులు, పిండి వంటలు అని అన్నారు.భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని, సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలని ఆ భగవంతున్నీ కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరికి ఈ సంక్రాంతి శుభం చేకూరాలని,ఈ పర్వదినాన్ని ఆనందంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని కోరుకుంటు.. రాష్ట్ర



ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా వార్డులో అందమైన ముగ్గులు వేసిన వారికి, కార్యక్రమంలో పాల్గొన్న 250 మంది మహిళలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కడవేరుగు సాయికుమార్,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో డిగ్రీ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ లక్ష్మీ , రోడ్డు భద్రతలు మరియు సోషల్ మీడియా పట్ల తీసుకోవాల్సిన బాధ్యతల పట్ల వేసినటువంటి ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ఇట్టి ముగ్గులు వేసిన మహిళలకు మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు ప్రత్యేక బహుమతులు అందజేశారు.

# వివేకానంద 164 వ జయంతి ఉత్సవాలు ఘనంగా

మేకార్తి దినపత్రిక, జనవరి 12 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సోమవారం వివేకనంద 164వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...స్వామీ వివేకానంద చిన్ననాటి నుండే ఆధ్యాత్మికం వైపు ఆకర్శితులయ్యారన్నారు. ముఖ్యంగా రామకృష్ణ పరమహంస బోధనలు ఆయనపై ప్రభావం చూపించడంతో హిందూ సన్యాసిగా మారారు.హిందూ సమాజానికి వివేకానంద చేసిన కృషిని కొనియాడారు.స్వామి వివేకానంద ఆధ్యాత్మిక ప్రసంగాలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందాయన్నారు. మానవసేవనే మాధవ సేవగా భావించి ప్రజలు సేవా దృక్పధం అలవర్చుకోవాలన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ సర్వ మత సమ్మేళనంలో ఆయన పాల్గొని అక్కడికి వచ్చిన అతితులని సోదర సోదరిమనులారా అంటూ ప్రసంగించి హిందూ సమాజంలో ఉన్న మానవతా విలువలను ప్రపంచానికి పరిచయం చేశారు.అమెరికా, యూరప్‌లలో వేదాంత, యోగా తత్వాలను బోధించారన్నారు.వెస్టర్న్ వరల్డ్‌లో హిందూయిజం కీర్తిని పెంచారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివేకానంద వాగ్ధాటికి ముగ్ధులైన ఎంతో మంది అతనికి శిష్యులుగా మారారన్నారు.పాశ్చాత్య సంస్కృతిని దేశంలో స్థాపితం కాకుండా చేసి, భారతీయ వారసత్వ సాంప్రదాయాలకు పునర్వైభవం అందించారన్నారు.నేటికీ వివేకానంద చూపిన బాటలో యావత్ భారతదేశం పయనిస్తుండటం గర్వకారణమన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలను



రాబోయే తరాలకు అందించడం మన బాధ్యతగా భావించాలని భావించారు. అదే సమయంలో వివేకానందుని బోధనలు పలువురికి ఆదర్శనీయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఉపసర్పంచ్ తాళ్ల విజయ్, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,మెంగని మహేందర్,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్,బెదురప్రశాంత్,వరి వెంకటేష్,చిగురు వెంకన్న,దీటి సత్యం, పప్పుల శ్రీకాంత్,పాశం హరీష్,గూడ బాల్ రెడ్డి,గంగాల రాజేష్,ప్రభాకర్ రావు,దగ్గు నవీన్,దుద్దెడ భాను,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం.

మేకర్తి దినపత్రిక జనవరి12 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.

ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి 10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.ప్రజా ఆరోగ్యా భద్రతకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కార్.దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మోటి దివ్య గారికి 23,500-రూపాయలు, కోరంపల్లి వెంకట్ రెడ్డి గారికి 13000 రూపాయలు చెక్కులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాలతో అందజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీని 5 లక్షల నుండి పది లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతకు రేవంత్ సర్కార్ పెద్దపీట వేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మేరా సంయుక్త శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, సర్పంచ్ అన్న పోయిన చంద్రశేఖర్, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కూడ వెల్లి దేవస్థానం డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్య భీమా మానవుని ఆర్థిక భీమా.

మేకర్తి దినపత్రిక జనవరి12 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.



ప్రతి ఒక్క కుటుంబం ఆరోగ్య భీమా తప్పని సరిగా చేసుకోవాలని దాని విలువ ప్రాధాన్యత తెలుసుకోవాలని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వయిజర్ నందాల కిషన్ గౌడ్ అన్నారు. మానవుని సొంత ఆనందం కోసం వృదా ఖర్చులు చేస్తున్నారు ఒక. మనిషి ఫంక్షన్ లు.మందుకు. చాయి. అని ఎన్నో వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ భీమా కట్టు కోలేక పోతున్నారు. అన్నారు.అమెరికా వంటి దేశాలలో ప్రతి పౌరుడికి భీమా తప్పనిసరి చేశారు. అని అన్నారు ప్రయివేటు ఆసుపత్రులలో లక్షలు ఖర్చు చేస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలు తమకు వున్న కొద్దిపాటి ఆస్తిని అమ్మి ఆ కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతుందని అన్నారు.అందుకే ప్రతి ఒక్క కుటుంబం ఆరోగ్య భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన కోరారు. తీసుకోవడం వలన ఆర్థికంగా . ఆరోగ్యంగా నష్టపోకుండా కుటుంబానికి.భద్రత ఇవ్వచు అని అన్నారు.

# గృహజ్యోతి లబ్ధిదారులకు వారికి సర్టిఫికెట్ అందించిన విద్యుత్ సిబంది.

మేకర్తి దినపత్రిక జనవరి12 అక్బర్ భూంపల్లి.మండలం. బాస బాలకిషన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీ లు అమలు చేస్తూనంది అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ. గృహ జ్యోతి లబ్ధిదారులకు భరోసనిస్తూ వారికి సర్టిఫికెట్ అందజేస్తున్న విద్యుత్ సిబ్బంది రాష్ట్రంలో గృహ జ్యోతి ద్వారా 52 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి 3600వేల కోట్లు అదన ఖర్చు భారం పడుతున్నది అయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం ఆపకుండా ప్రజల అండగా వుంటూ 200 యూనిట్లు కరెంట్ చార్జి ఉచితంగా అందిస్తూ ప్రజలకు భరోసానిస్తున్నది గతంలో ఒక నెలకు కరెంట్ బిల్ వచ్చేసి సామాన్యమైన కుటుంబానికి 500 నుంచి 800 బిల్ అవుతుంది బారాన్ని ప్రభుత్వం భరిస్తూ గృహజ్యోతి కుటుంబాలకు అండగా ఉంటు 500 నుండి 800 రూపాయలు సేవ్ చేస్తూ ఆ కుటుంబంలో పిల్లల విద్యకు అలా ఆరోగ్యానికి ఖర్చు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

# దుబ్బాక మున్సిపాలిటీ 18 వ వార్డు అభివృద్ధి కోసం.

మేకర్తి దినపత్రిక జనవరి12 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



దుబ్బాక పట్టణ ప్రజలకు మరియు18వార్డు ప్రజలకు పెద్దలకు అక్కలకు అమ్మలకు యువకులకు ప్రింటు ఎలెక్ట్రానికి మీడియా పెద్దలకు మిత్రులకు ముందస్తుగా బోగి సంక్రాంతి శుభాకాంక్షలతో 18వార్డు అభివృద్ధి కోసం ఎలక్షన్ లో నిలబడుతున్నాము. అవినీతి లేని వార్డు గా ఒక ప్రణాళిక తో అభివృద్ధి చేయాలని ఉన్నది. ఆస్తులు సంపాదించడం కోసం మా కుటుంబం రాజకీయాల్లో రావడం లేదు. ప్రజలకు సేవ చేయడమే మా ధ్యేయం . మాకు సిద్దిపేటలో కానీ మరి ఎక్కడ ఆస్తులు లేవు. పుట్టింది దుబ్బాక లోనే చచ్చేది కూడా దుబ్బాకలోనే ప్రజల కోసమే ప్రజల అభివృద్ధి కోసమే మా తపన. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా దుబ్బాక పట్టణాన్ని ఏనాడు విడువలేము. మా ప్రజలే మాకు ముఖ్యం మీ దీవెనలతో మమ్మల్ని గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలని కోరుకుంటూ. జై. దుబ్బాక మీ. శ్రీరాం. సరస్వతినరేందర్

# స్వామి వివేకానంద జయంతి.

మేకార్తి దినపత్రిక జనవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండల కేంద్రంలోని చేర్యాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద స్టార్చ్ దగ్గర మరుమాముల రామన్న ఆధ్వర్యంలో చేర్యాల లో కొత్తగా వచ్చిన సీఐ బానోతు రమేష్ ,ఎస్ఐ నవీన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి వివేకానంద స్వామి వారికి ఘనంగా పూలమాలలు వేయడం జరిగింది సిఐ రమేష్ మాట్లాడుతూ నేను జాయిన్ అయిన తర్వాత ఇక్కడికి రావడం మొదటి కార్యక్రమం అని కొనియాడి ఇంత మంచి కార్యక్రమంలో నేను పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది అని మాట్లాడడం జరిగింది. ఎస్సై నవీన్ మాట్లాడుతూ యూత్ మొత్తం వివేకానంద అడుగుజాడలోనే నడవాలని మాట్లాడడం అయినది. మర్మాముల రామన్న సిఐ రమేష్ కు మరియు ఎస్సై నవీన్ కు శాలువాలతో సత్కరించి ఇద్దరు అధికారులు వివేకానందుని జయంతి సందర్భంగా మొదటగా ఇక్కడికి వచ్చినందుకు చాలా సంతోషమని చెప్పారు అలాగే సీఐ రమేష్ చేతుల మీదుగా తుమ్మలపల్లి అనూష గణేష్ ప్రీస్కూల్ పేరెంట్స్ చేర్యాల 11వ అంగన్వాడి చిన్నారులకు పలకలు అరటి పళ్ళు డొనేట్ చేయడం జరిగింది.మరియు జిన్నారం రమేష్ సిఐ చేతుల మీదుగా క్యారీ బ్యాగ్స్ అందరికీ పంపిణీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రావు, రాజేశం, సూర్యనారాయణ, వంశీ వీధి గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి పిల్లల పేరెంట్స్, హెల్పర్ పాల్గొనడం జరిగింది.

# అనుమతి లేకుండా బోరువేసిన. రైతు . పరిశీలించిన. తహసీల్దార్.

మేకర్తి దినపత్రిక జనవరి12 నిజాంపేట్ మండల రిపోర్టర్ రాము.



మెదక్ జిల్లానిజాంపేట మండల పరిధి కల్వకుంట గ్రామం లో అనుమతి లేకుండా బోరు వేసిన రైతు భూమి ని పరిశీలించిన నిజాంపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్ గారు. చుట్టుపక్కల రైతులతో కలిసి రైతు భూమిని పరిశీలించారు అక్కడ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏజెండాతోనే ఎన్నికల బరిలోకి రావాలి.

**- చేర్యాల డివిజన్ జేఏసీ చైర్మన్ డా.పరమేశ్వర్.**

మేకార్తి దినపత్రిక జనవరి 12
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల రెవెన్యూ డివిజన్ ఎజెండాతో మాత్రమే అధికార-ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల బరిలోకి రావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కోరారు. సోమవారం స్థానిక జేఏసీ కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ అందె అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాంప్రదాయ ప్రకారం అభివృద్ధి నినాదంతో కాకుండా చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటే ప్రధాన ఏజెండాగా ఎంచుకొని ఎన్నికల బరిలోకి రావాలని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులకు జేఏసీగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్లుగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సకల జనులు ఏకమై పోరాటం చేసినా నాటి నేటి అధికార పక్షాలు నిర్లక్ష్యం చేస్తూ పెడచెవున పెడుతున్నారని అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం అనువైనటువంటి సమయం ఆసన్నమైందని ప్రజలు అందుకు మానసికంగా ఉద్యమాలకు సంసిద్ధులై రాజకీయ పార్టీలను నిలదీసి డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేయాలని ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతోనే అస్తిత్వం ఉనికి ఆత్మగౌరవం ఉన్నదని రాబోయే భవిష్యత్తులో నియోజకవర్గాన్ని సాధించుకునే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. అందుకోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ నియోజకవర్గ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, గద్దల మహేందర్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహచారి, మిట్టపల్లి నర్సిరెడ్డి, నంగి కనకయ్య, గూడెపు సుదర్శన్, సుంకోజు రజిత, తాడెం వెంకటస్వామి, గోమారపు నర్సయ్య, ప్రేమ్ కుమార్, బిక్షపతి, సత్తయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 163 వ జయంతి



**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 జయంతి వేడుకలు, గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడె రమేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని ఈ రోజు మనం జరుపుకుంటున్నది కేవలం ఒక మహానుభావుని జయంతి కాదౌఇది భారత యువతకు దారి చూపిన మహాత్ముని జయంతి.స్వామి వివేకానంద ప్రపంచానికి భారత సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పిన యోధుడు.“ లేవండౌ మేల్కొనండౌ మీ లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి” అని యువత మేలుకో ...దేశాన్ని.. ఏలుకో అని యువతకు నినాదం ఇచ్చిన గొప్ప మహానుభావుడు.ఆయన మాటల్లో ధైర్యం ఉంది, దారిలో వెలుగు ఉంది, ఆయన జీవితం మనందరికీ ఒక జీవించే పాఠం.మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నమ్మి యువతలో ఆత్మవిశ్వాసం నింపిన మహాపురుషుడు వివేకానందుడు.ఆయన బోధనలను మన జీవితంలో అమలు చేస్తే మనమే కాదౌ మన దేశమే ముందుకు నడుస్తుంది.ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ,ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్ డాక్టర్ సత్యనారాయణ కొక్కు దేవేందర్ యాదవ్ ఎక్కల్ దేవి చంద్రంయాదవ్ శ్రీనివాస్ చారి నర్సింలు నరేష్ మరియు యువత పాల్గొన్నారు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని జారండ్ ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ ఇర్ఫాన్ అన్సారీ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.

# దిశా పేపర్ ప్రతులను దగ్ధం చేసిన అక్బర్ పేట భూంపల్లి మండలకాంగ్రెస నాయకులు.

మేకర్తి దినపత్రిక జనవరి 12 అక్బర్ పెట్ భూంపల్లి మండల్ రిపోర్టర్.బాస బాలకిషన్.



చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిపై అసత్య కథనానికి నిరసనగా.కాంగ్రెస్ పార్టీ కోసం, దుబ్బాక అభివృద్ధి కోసం నిబద్ధతగా పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు.లిదుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్.లిఅక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశా పేపర్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం, దుబ్బాక అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిపై అసత్య కథనం ప్రచురించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అయోమయం సృష్టించే విధంగా తప్పుడు వార్తలు ప్రచురించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఆరోజు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్న, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పైన, మంత్రి హరీష్ రావు గారి పైన పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని తెలిపారు. ఈరోజు దుబ్బాక నియోజకవర్గం లో 56 మంది సర్పంచులను గెలిపించుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్తూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి అసత్య కథనాలను ప్రచురించడం బాధాకరమని తెలిపారు. ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఓటమిపాలైన దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు 22 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని రానున్న రోజుల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కూడ వెల్లి దేవస్థానం డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాను రద్దుకు పూనుకుంటే ఊరుకోము

**- జిల్లాను రద్దుకు పూనుకుంటే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుంది.**
**- అనేక పోరాటాల ఫలితమే సిద్ధిపేట జిల్లా సాకారం**
**- రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దు**

మేకార్తి దినపత్రిక జనవరి10 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



సిద్ధిపేట జిల్లా ఫోరం ప్రతినిధుల హెచ్చరిక సిద్ధిపేట జిల్లా సాధన నాలుగున్నర దశబ్దాల ప్రజల ఆకాంక్ష తద్వారా ప్రజా పోరాటల ఫలితంగా సిద్ధిపేట జిల్లా సాకారం ఆయిందని ఎవరి దయా దక్షిణ్యాల మీద కాదని సిద్ధిపేట జిల్లా ఫోరం అధ్యక్షులు వంగ రాం చంద్రరెడ్డి, సమన్వయ కర్త తుమ్మనపల్లి శ్రీనివాసు లు స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా కేంద్రం ఏర్పాటు లక్ష్యంగా ఆవిర్భవించిన సిద్ధిపేట జిల్లా ఫోరం 2012 నుండి పలు కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని బలోపేతం చేసిన చరిత్ర ఫోరం దని వారు అన్నారు. ఈరోజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా సాధనలో జిల్లా వారీగా సదస్సులు, సమావేశలు, పాదయాత్రలు, వినూత్నంగా ఛలో పోస్టాఫీసు కార్యక్రమం, వందలాది ప్రజా సంఘాలు- ప్రతినిధులు ఫాక్స్ ద్వారా వినతులు పంపించడం, రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులకు పోస్ట్ కార్డుల ద్వారా విన్నపాలు అంతే కాకుండా వందలాది మంది ఫోరం కార్యకర్తలు ర్యాలీగా రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో అప్పటి గౌ.ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని స్వయంగా కలిసి సిద్ధిపేట కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించి వినతి పత్రం అందజేయగా ఎప్పుడు రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేయవలసి వస్తే మొదటి ప్రాధాన్యతగా సిద్ధిపేటను జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో సిద్ధిపేట పట్టణానికి విచ్చేసిన శ్రీకృష్ణ కమిటీకి త్వరలో సాకారమయ్యే తెలంగాణ రాష్టంలో పలు నూతన జిల్లాల ఏర్పాటు ఆవశ్యకతపై సవివరంగా ఒక నివేదికను అందజేశారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాల పునర్విభజనపై చేసిన విధాన పరమైన ప్రకటన ఆ తర్వాత వివిధ దిన పత్రికల్లో వచ్చిన వార్తలు పలు అనుమానాలకు దారితీస్తున్నాయని వారు అన్నారు. రాష్ట్రంలో పెద్ద జిల్లాలో పదకొండవ స్థానం సిద్ధిపేట జిల్లాది అని, రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో పన్నెండవ స్థానం సిద్ధిపేటది అని అంతే కాకుండా సాహిత్య, సాంస్కృతక, విద్య, వైద్య, వాణిజ్య, వ్యాపార కేంద్రంగా విశేష ప్రాముఖ్యతలను సంతరంచుకున్న సిద్ధిపేట జిల్లా కేంద్రంగా భవిష్యతతులోనూ కొనసాగుతుందని మార్చడం ఎవరి తరం కాదని రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దని ఫోరం ప్రతినిధులు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో కార్యదర్శి కాజీపేట సత్యనారాయణ,గుండ్ల జనార్ధన్, బత్తుల నారాయణ, కళా సాధాశివ తదితరులు పాల్గొన్నారు.


# దిశా పేపర్ ప్రతులను దగ్ధం చేసిన అక్బర్ పేట భూంపల్లి మండలకాంగ్రెస నాయకులు.

మేకర్తి దినపత్రిక జనవరి 12 అక్బర్ పెట్ భూంపల్లి మండల్ రిపోర్టర్.బాస బాలకిషన్.






చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిపై అసత్య కథనానికి నిరసనగా.కాంగ్రెస్ పార్టీ కోసం, దుబ్బాక అభివృద్ధి కోసం నిబద్ధతగా పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు.దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్.లిఅక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశా పేపర్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం, దుబ్బాక అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిపై అసత్య కథనం ప్రచురించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అయోమయం సృష్టించే విధంగా తప్పుడు వార్తలు ప్రచురించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఆరోజు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్న, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పైన, మంత్రి హరీష్ రావు గారి పైన పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని తెలిపారు. ఈరోజు దుబ్బాక నియోజకవర్గం లో 56 మంది సర్పంచులను గెలిపించుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్తూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి అసత్య కథనాలను ప్రచురించడం బాధాకరమని తెలిపారు. ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఓటమిపాలైన దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు 22 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని రానున్న రోజుల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కూడ వెల్లి దేవస్థానం డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 11న 189వ నగర సంకీర్తన

మేకార్తి దినపత్రిక

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఆదివారం ఉదయం 6-15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 189వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మీ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు




## హన్మంత్ రావు పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ నాయకులు రాయికోటి నర్సిములు

మేకార్తి దినపత్రిక

ఈ రోజు ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ హన్మంత్ రావు పాటిల్, యువ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్ కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోటి నర్సిములు... ఝరాసంగం లోని హన్మంత్ రావు పాటిల్ గెస్ట్ హౌజ్ లో మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కలిసిన సందర్బంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా హన్మంత్ రావు పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే పలు అభివృద్ధి పనులు సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, డప్పుర్ సంగమేష్, శ్రీకాంత్ రెడ్డి, జాన్ శ్రీకాంత్,అంబేద్కర్, డప్పూర్ హరి తదితరులు ఉన్నారు.



## ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం ఇంద్రమ్మ బ్యాగుల పంపిణీ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక

ఝరా సంఘం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సన్నబియ్య కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది; ఇది సాధారణంగా రేషన్ షాపులలో దొడ్డు బియ్యం నంలో లభిస్తుంది, దీనిని అని కూడా అంటారు, ఆరోగ్య ప్రయోజనాల కోసం మరియు ప్రజలకు మెరుగైన నాణ్యత అందించడం దీని ఉద్దేశ్యం.ఇందిరమ్మ సన్న బియ్యం బ్యాగుల పంపిణీ" అంటే తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మ హామీలకు సంబంధించిన వివరాలతో కూడిన పర్యావరణహిత బ్యాగులను పంపిణీ చేయడం. ఇది ప్రజలకు మంచి నాణ్యమైన బియ్యం అందించడం, దొడ్డు బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసం ప్రారంభించబడింది, దీనితో పేదలందరూ సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృత్ ఉప సర్పంచ్ రాములు డీలర్ సత్తార్ మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షకిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## సదాశివపేట్14న అయ్యప్ప స్వర్ణ ఆభరణాల ఊరేగింపు.

**అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనె శంకర్ స్వామి, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్.**

మేకార్తి దినపత్రిక

సదాశివపేటలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 14న జరగబోయే అయ్యప్ప



స్వర్ణ ఆభరణాలు ఊరేగింపు లో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి,ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి స్వర్ణ ఆభరణాలు సంగమేశ్వర మందిరం నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందని, శాస్త్రి రోడ్డు బస్టాండు గొల్ల కేరి ద్వారా దుర్గాభవాని మందిరం వరకు చేరుకొని అమ్మవారికి ఇచ్చిన అనంతరం చెన్న బసవేశ్వరం నుండి గాంధీ చౌక్ మీదుగా అయ్యప్ప స్వామి మందిరములకు చేరుకొని మందిరంలో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలన్నారు.

ఈ సమావేశంలో ఓదెలరవీందర్ ,అమరాది రాచ్చన్న, అనిమిశెట్టి విష్ణు,నర్సింహ గౌడ్, జయరాం గౌడ్,చీల శివ,ముప్పిడి సంతోష్,నరేష్ పంతులు,అమెరికా మాట అధ్యక్షులు కిరణ్ దుద్దాగి పాల్గొన్నారు.

# కెసిఆర్ నగర్ లో సంక్రాంతి సంబరాలు

**- టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్.ముగ్గుల పోటీలు .కైట్ ఫెస్టివల్**

మేకార్తి దినపత్రిక జనవరి11 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట మండలం సిద్దిపేటలోని కెసిఆర్ నగర్ లో దొంతుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మరియు ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ గ్రాండ్ ఫైనల్‌లో:

విన్నర్స్: ఏకే 47 టీం అద్భుత ప్రదర్శనతో టైటిల్ కైవసం చేసుకున్నారు.

రన్నర్స్: బ్లాస్ట్ హిట్టర్స్ చివరి వరకు పోరాడి రన్నరప్‌గా నిలిచారు.

ప్రైస్ మనీ: విజేతలకు సీనియర్ రాజకీయ నాయకులు పత్రి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ట్రోఫీ మరియు



నగదు బహుమతులు అందజేశారు.

**ముగ్గుల పోటీలు - మహిళల ఉత్సాహం:**

ఉదయం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుండి విశేష స్పందన లభించింది.

ముఖ్య అతిథులు: సిద్దిపేట టూ టౌన్ సీఐ గౌరవనీయులు ఉపేందర్ సార్, 2వ వార్డ్ కౌన్సిలర్ నాయిని చంద్రం నీలం రమేష్ పథకం నాగరాజు నాయ నిర్ణయాతలు గా శ్రీమతిసంధ్య రెడ్డి శ్రీమతి ఉమ రెడ్డి శ్రీమతి ఇంద్రాణి గౌడ్ శ్రీమతి రమ శ్రీమతి వినోద విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

**కైట్ ఫెస్టివల్:**

చిన్నపిల్లల కోసం నిర్వహించిన గాలిపటాల పండుగ (కైట్ ఫెస్టివల్) ఆకట్టుకుంది. దొంతుల సురేష్ స్వయంగా పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసి వారిలో సంతోషాన్ని నింపారు.

**సహకరించిన వారు:**

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన వారు:

నిర్వహణ: ఎంపైర్‌గా సంతోష్, లెగ్ ఎంపైర్‌గా సాయి, స్కోరర్‌గా శ్రీపతి సతీష్.సౌండ్ డీజే సాయి. ?కామెంట్రీ: తన గంభీరమైన స్వరంతో అందరినీ ఉత్సాహపరిచిన బైరి మురళి ?సహకారం: చరణ్, సాయి ,మెరుగు అజయ్, అనంతగిరి మహేష్, నారనోపెట్ గణేష్ మరియు ఇతర సభ్యులు.

**ముగింపు:**

ఈ సందర్భంగా దొంతుల సురేష్ మాట్లాడుతూ.. కెసిఆర్ నగర్ ప్రజలందరూ ఐకమత్యంతో ఈ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## స్వామి వివేకానంద 163 జయంతి ఘనంగా జరిపారు

**- సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సర్పంచ్ మరియు పాలకవర్గం స్వామి వివేకానంద 163 జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరిపారు సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచానికి భారత సంస్కృతిగొప్పతనాన్ని చాటి చెప్పిన యోధుడు లేవండి ..మేల్కొనండి .. మీ లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి.. అని యువతకు నిదానమిచ్చిన గొప్ప మహానుభావుడు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఈవో వినీల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు గోగు లింగం యాదవ్ మరియు పాలకవర్గం యువత పాల్గొన్నారు



## హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన

మేకార్తి దినపత్రిక జనవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని జనసేన పార్టీ అధిష్టానం ప్రకటించడంతో, నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ ఆదేశాల మేరకు, హుస్నాబాద్ పట్టణ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని పట్టణ అధ్యక్షుడు సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భావజాలాన్ని, ఆయన ఆశయాలను, సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. ఈ మేరకు జనసేన అభ్యర్థులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల సంజీవ్, ఉపాధ్యక్షుడు నేవూరి పవన్, ప్రధాన కార్యదర్శి కొమ్ముల మధుబాబు, సాగర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 163 జయంతి

**- సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి 163వ రోజు ను నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి కార్యదర్శి శిరీష మరియు పాలకవర్గం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరిపారు సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు స్వామి వివేకానంద ప్రపంచానికి భారత సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పిన యోధుడు ..యువత ..మేలుకో ..దేశాన్ని ఏలుకో ..అని యువతకు నినాదం ఇచ్చిన గొప్ప మహానుభావుడు అని ఆయన మాట్లాడారు



## తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించండి..

మేకర్తి దినపత్రిక జనవరి12 మెదక జిల్ల నిజాంపేట్ మండల రిపోర్టర్. రాము.



తెలంగాణ రాష్ట్రంలో పాటను బతుకు దెరువు గా భావించి, రెక్కాడితే డొకడని పరిస్థితులు,ఇప్పటికైనా ఉద్యమ కళాకారులను గుర్తించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము . అలాగే హైదరాబాద్ లోని జనవరి 20/1/2026 నాడు ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యం లో ధర్నా ని మెదక్ జిల్లా ఉద్యమ కళాకారులు విజయవంతం చేయగలరు.

వల్లపు స్వామి కళాకారుడు. మెదక్ , జిల్లా

## రసులాబాద్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి.

మేకార్తి దినపత్రిక జనవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో" స్వామి వివేకానంద జయంతి "సందర్భంగా స్వామి వివేకానంద ఫోటో కి పూలమాల వేసి జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ పంచాయతీ కార్యదర్శి బాల నరసయ్య మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు పరశురాములు మంజుల మరియు గ్రామస్తులు శ్రీనివాస్ మహిపాల్ యాదయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ భీమన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

మేకార్తి దినపత్రిక, జనవరి 12 వేములవాడ ప్రతినిధి

**మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా వేములవాడకు పోటెత్తిన భక్తులు**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు స్వామివారి దర్శనానికి 5 గంటల సమయం దేవాలయంలో ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.

# దేశ అభివృద్ధి, పంచాయితీ అభివృద్ధిలో కీలక పాత్ర సర్పంచ్ లదే

**- కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం శాసనసభ్యులు.**

మేకార్తి దినపత్రిక జనవరి 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తండా పంచాయితీని తండా అభివృద్ధి బోర్డుగా ఏర్పాటు చేయాలని,తండా పంచాయితీని రెవిన్యూ పంచాయితీగా గుర్తించాలని, ఏజెన్సీ చట్టాలను,జిఓ 3 స్థానంలో కొత్త జిఓ రావడంలో సర్పంచ్ లు భాగస్వామ్యం కావాలి:ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,జీఎల్ఎస్ జాక్ చైర్మన్.
గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జి.ఎల్.ఎస్ జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన లంబాడి సర్పంచ్-ఉప సర్పంచ్ ల సన్మాన మహోత్సవ అభినందన సభ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కునంలేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ నూతన సర్పంచ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సర్పంచ్లు తండాల అభివృద్ధికి కృషి చేయాలని దేశ సమాగ్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామపంచాయతీలో
పాలుపంచుకోవాలని ,ప్రతి సమస్యను దగ్గరుండి సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని అన్నారు.
ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జాక్ చైర్మన్ మాట్లాడుతూ తండా పంచాయితీని తండా అభివృద్ధి బోర్డుగా ఏర్పాటు చేయాలని,తండా పంచాయితీని రెవిన్యూ



పంచాయితీగా గుర్తించాలని, ఏజెన్సీ చట్టాలను,జిఓ 3 స్థానంలో కొత్త జిఓ రావడంలో సర్పంచ్ లు భాగస్వామ్యం కావాలని అన్నారు.
గిరిజన చట్టాలైన పెస చట్టం పరిరక్షణ ఏజెన్సీలో 100 % రిజర్వేషన్ల విద్యా ఉద్యోగాల్లో గిరిజన్లో వాటా వారికి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీలోని యువత గంజాయికి బానిస కాకుండా చూడాలని గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రాఖ షాబీర్ భాష ,నాన్సూ రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు రాజేష్ నాయక్ .జాక్ సెక్రటరీ జనరల్ రమేష్,న్యాయవాది బానోత్ రమేష్ నాయక్ ,వైస్ ఛైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్, మాలోత్ విగ్నేష్ నాయక్, లాకావత్ వెంకటేశ్వర్లు, బట్టు జుంకీలాల్ నాయక్ , బోడా లాలు నాయక్ గూగులోతు కృష్ణ నాయక్, భూక్యా వెంకట్ నాయక్, హథీరాం నాయక్, జీ .శ్రీనివాస్ నాయక్, జేఏసీ అధికార ప్రతినిధిలు రవి రాథోడ్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, చుంచుపల్లి మండలం మాజీ వీ్రా బాదావత్ శాంతి బాయి, బాదావత్ సీతారాం,ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్ నాయక్ ,+సూా - జీూజ కోశాధికారి మంగీలాల్ నాయక్,జనరల్ సెక్రటరీ మోహన్ నాయక్, గూగులోతూ దేవిలాల్ నాయక్, జాక్ ప్రధాన కార్యదర్శులు నువ్వునావత్ రాంబాబు నాయక్ ,సురేష్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, నూనావత్ బాలాజీ నాయక్, బర్మావత్ హరి నాయక్, జరుపులా లచ్చు నాయక్, భూక్య లక్ష్మణ్, బిచ్చు నాయక్ , నాగేశ్వరరావు పాడియా, ఉపేందర్ నాయక్,జాయింట్ సెక్రటరీలు భూక్యా శ్రీను, భానోత్ సేవ్య నాయక్, బానోతు కిషన్ నాయక్, మాలోత్ బాలు, వంకుడోత్ రమేష్ బాబు, ధరావత్ నాగరాజు నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలు శీను నాయక్ బాలు, నాయక్, సక్రూ నాయక్, లావుడియా పూర్ణ నాయక్, శ్రీనివాస్ నాయక్ రాజ్ కుమార్ నాయక్, రాంసింగ్ నాయక్, సురేష్ నాయక్, బాబురావు నాయక్, రూప్ల నాయక్, భట్టు హుస్సేన్ నాయక్, అనిల్ నాయక్, మీడియా సెక్రెటరీ పూర్ణచంద్ర నాయక్, వినోద్, నాగరాజు నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది లంబాడి సర్పంచులు ఉపసర్పంచ్లు పాల్గొన్నారు.వందల మంది లంబాడి ప్రముఖులు పాల్గొన్నారు.

# అలనాటి మధుర స్మృతులకోసం మళ్లీ ఒక్కరోజు

**- పూర్వవిద్యార్థులు**

మేకార్తి దినపత్రిక

అలనాటి మధుర స్మృతులకోసం మళ్లీ ఒక్కరోజు అని విజయవాడ ఆర్థిక సమత మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ చందా సత్యనారాయణ అన్నారు. ఆత్మకూరు మండలం లోని పెంచకలపేట గ్రామ 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ కందకట్ల నరహరి అధ్యక్షతన జరిగింది. ముఖ్యాతిథి సత్య నారాయణ మాట్లాడుతూ గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు కృషి చేస్తానని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిచేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. గత 51 సంవత్సరల క్రితం చదివిన పాఠశాలలో కలుసుకోవడం చాలా స తోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తిని అశోక్ గౌడ్,రేవురి నారాయణ రెడ్డి,నరిశెట్టి ప్రవీణ్ కుమార్,గజేందర్ రెడ్డ్,మాధవ రెడ్డి, నిమ్మటూరి ప్రకాశం,బి జె కమలాకర్,పి బీమురావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాలు

మేకార్తి దినపత్రిక జనవరి 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్దిపేట, సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ మరియు సిద్దిపేట రవాణా శాఖ వారు కలిసి సిద్దిపేట కోర్ట్ నుండి విక్టరీ చౌరస్తా వరకు రోడ్డు భద్రత స్లొగన్స్ ఇస్తూ ఫ్ల కార్డు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి మాట్లాడుతూ అందరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపకూడదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డ్రంకన్ డ్రైవ్ లో పట్టుపడితే 10000 రూపాయల జరిమానా విధిస్తున్నామని రెండవసారి పట్టుబడితే కచ్చితంగా జైలు శిక్ష విధించబడుతుందని చెప్పారు, అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపవాలని, ఫోర్ వీలర్ వెహికల్స్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు అదేవిధంగా సిద్దిపేట పట్టణంలో కూడా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే ద్విచక్ర వాహనాలకు కూడా కచ్చితంగా చలానా విధించవలసిందిగా పోలీస్ శాఖకు సూచించారు అందరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనాపురం గ్రామంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ జ్ఞాపకార్థం**
**- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన, కొత్త సర్పంచ్ మైదం రాకేష్..**

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఆదివారం సంక్రాంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కీశ్రీశ్రీ శేశ్రీశ్రీ దొంతి కాంతమ్మ జ్ఞాపకార్థం విజేతలకు, పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళను ప్రదర్శించారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి గ్రామానికి చెందిన ఎరుకల రాధిక, రెండు బహుమతి ఉప్పుల వర్ష, మూడో బహుమతి గొటుకుల జ్యోతి,అదనపు బహుమతి బోనగిరి రాధిక అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి



ముగ్గుల పోటీలు నిర్వహించడం ద్వారా మహిళల్లోని ప్రతిభను గుర్తించినట్లు అవుతుందని, మహిళలు కేవలం ఇంటి వరకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు నడవాలని కోరారు.ఈ పోటీలకు సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, మహిళలకు,యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీల,మహిళా సంఘాల ప్రతినిధులు శాంతకుమారి,ఉమ,ఉప సర్పంచ్ మండల నరసింహారావులు,వార్డు సభ్యులు శ్రీకాంత్,రాజు, గ్రామస్తులు తిరుమలేష్,రాములు, రాకేష్,నవీన్,అనిల్,వెంకటేష్, శ్రీను,మహిళలు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డొనేషన్ చేసిన కనకరాజు




మేకార్తి దినపత్రిక జనవరి 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నందు డెలివరీ కేస్ కి అత్యవసరంగా ా అవసరం ఉండగా కనకరాజు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందుకొని డ్యూటీ లో పర్మిషన్ తీస్కొని వెళ్లి 4వ సారి బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది.

# హనుమకొండ-వరంగల్ ఏకీకరణకు ప్రభుత్వానికి మద్దతు:

**- నాయిని రాజేందర్**



మేకార్తి దినపత్రిక

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు, హనుమకొండ, వరంగల్ జిల్లాలను తిరిగి కలపాలనే ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని. ఖాజీపేట--హనుమకొండ--వరంగల్ ట్రైసిటీని హైదరాబాద్కు సమాంతరంగా అభివృద్ధి చేయడానికి పౌర సంఘాలు చేపట్టిన ఉద్యమానికి ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ ఆధ్వర్యంలో ఏకశిలా పార్క్, హనుమకొండ వద్ద జరిగిన నిరసన దీక్షలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, రాజకీయ స్వార్థంతో వరంగల్ జిల్లాను ఆరు ముక్కలుగా విభజించిన దాన్ని విమర్శించారు. అశాస్త్రీయ విభజనతో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు, అధికారులు గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. క్రమంలో మాజీ మేయర్ టీ. రాజేశ్వరరావు, సీపీఎం నాయకులు చుక్కయ్య, ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నాయకుడు రావు అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. నేతలు హనుమకొండ, వరంగల్ జిల్లాలను తిరిగి ఏకీకరించి నగరాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

# హిజాబ్, మహిళా నాయకత్వం పై అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు:

**- చర్చ సృష్టించిన ముస్లిం రాజకీయ వేదిక**



నమస్తే ఇందూర్: వరంగల్

ముస్లిం రాజకీయ నేత, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల ఒక వ్యాఖ్యలో "హిజాబ్ ధరించిన మహిళ ఒక రోజు భారత ప్రధాని అవుతుంది" అని అన్నారు. అయితే, ఈ వ్యాఖ్య పలు వర్గాల్లో చర్చను ప్రారంభించింది. అనేకులు, "ముస్లింలలో మహిళలు రాజకీయ సదనాల్లో అవకాశాలు పొందలేదని" గమనిస్తూ, ఎంఐఎం చరిత్రలో ఇప్పటివరకు ఒక్క మహిళా ఎమ్మెల్యే, ఎంపీ లేదా ఎమ్మెల్సీ కూడా రాలేదని గుర్తు చేస్తున్నారు. పార్టీ తరపున మహిళలను ప్రతినిధులుగా బయటకు రాకుండా ఉంచడం, ఓటర్లలో మహిళా నాయకత్వానికి అవకాశాలు లేని పరిస్థితి సమీక్షకు వస్తోంది. కొంతమంది అసద్ వ్యాఖ్యలను సాంకేతికంగా సీరియస్గానే కాకుండా, సాధారణ ప్రచార వ్యాఖ్యలుగా తీసుకుంటున్నా, మహిళా రాజకీయ స్వరూపంపై పెద్ద వివాదం మొదలైంది. నెటిజన్లు, రాజకీయ విశ్లేషకులు ఈ మాటలు పార్టీ విధానంతో ముడిపడి ఉంటే, నిజమైన మార్పు కోసం ఇంకా ఏం చేయాలో ప్రశ్నిస్తున్నారు. ఇక అసద్ భాయ్ తన పార్టీ లో మహిళల పాత్రపై ప్రామాణికంగా స్పందిస్తారా, లేదా ఇదే ఒక ప్రచార ఉద్దేశపు వ్యాఖ్యనే అవుతుంది, అనేది సామాజిక వేదికలలో చర్చ కొనసాగుతోంది.

# మంత్రులకు ఘన స్వాగతం పలికిన ఇనుగాల

మేకార్తి దినపత్రిక

హన్మకొండ జిల్లా కాజిపేట రైల్వే స్టేడియంలో నిర్వహించిన 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో ఛాంపియన్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డిని, వాకాటి శ్రీహరిని మరియు చైర్మన్ శివసేన రెడ్డిని మడికొండ వద్ద స్వాగతం పలికిన వరంగల్ కూడా చైర్మన్,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రావు రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# చేర్యాల డివిజన్ ఏర్పాటు చేయాలని ఎంపీ చామలకు జేఏసీ వినతి.

**- సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తా.**
**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్.**
**- అవకాశం వచ్చిన ప్రతీసారి అసెంబ్లీలో లేవనెత్తుతున్న ఎమ్మెల్యే పల్లా.**

మేకార్తి దినపత్రిక జనవరి 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం చేర్యాల పట్టణానికి వచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసి చేర్యాల ప్రాంత అస్తిత్వం,ఉనికి, ఆత్మగౌరవం ఈ ప్రాంత ఔనత్యం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పైనే ఉన్నదని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ వివరించారు. దీనిపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత తాను తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లా స్పందించి అవకాశం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ అసెంబ్లీ సమావేశాల్లో లెవనెత్తుతూ ప్రభుత్వం దృష్టికి తీవ్రంగా తీసుకెళ్తున్నానని, ఎంపీ సహకారంతో రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ లు గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగ రావు, ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, చంద శ్రీకాంత్, నంగి కనకయ్య, సుంకోజు రజిత, గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**– బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ**




**మేకార్తి దినపత్రిక**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్.4 నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు చస్మా ఉద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ మోహన్ లతో కలిసి మ్యాన ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను ప్రధానం చేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మండల బీఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ ఖిజర్ యఫై గోల్డ్ కప్ తో జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరం పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయం అని, దేశంలో ఎక్కడ లేని విదంగా ఒక వ్యక్తిగత టోర్ని ఇంత పెద్ద మొత్తం 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టోర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. అస్రర్ సీసీ ఔరంగబాద్ మరియు నాయిమ్ ఎలెవన్ నిజామాబాద్ సీసీ మధ్య జరిగిన పోరులో టాస్ గెలిచి అస్రర్ సీసీ బ్యాటింగ్ ఎంచుకోవడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 178 పరుగులు చేయడంతో 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి నిజామాబాద్ సీసీ జట్టు 19.2 ఓవర్లలో 153 పరుగులు చేసి అలౌట్ అవ్వడంతో అస్రర్ సీసీ 26 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమి ఫైనల్ కు అర్హత సాధించింది. 21 పరుగులు చేసి, 3 వికెట్లు సాధించడంతో హమీద్ రజా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. రెండవ మ్యాచ్ లో జోహార్ఫా శేకపూర్ సీసీ మరియు డిసి ఎలెవన్ ఫరిద్ జట్ల మధ్య జరిగిన పోరులో శేకపూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టనికి 224 పరుగులు చేయడంతో 225 పరుగుల లక్ష్యంతో డిసి బరిలోకి దిగి 20 ఓవర్లలో 201 పరుగులే చేయడంతో 23 పరుగులతో శేకపూర్ సీసీ విజయం సాధించి క్వార్టార్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు తట్టు నారాయణ, మొహమ్మద్ చెష్మోద్దీన్ ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,రాథోడ్ మోహన్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం మరియు అదనంగా తట్టు నారాయణ మరియు వారి సోదరుడు తట్టు విశ్వనాథ్ లు శేఖాపూర్ జట్టుకు పది వేయిల రూపాయలు నగదు రివార్డును సైతం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేష్ ,తులసి దాస్ గుప్తా ,ప్రభాకర్,శ్రీకాంత్ , ఫైయాజ్ ,సాయిరెడ్డి, బూడిదిపాడు రాజు, సన్నీ, శ్రీకాంత్, ప్రభు ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు

# మృత్యువు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన డా.పెసరు విజయచందర్ రెడ్డి



**మేకార్తి దినపత్రిక**
దామెర మండలం లాదెళ్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కాసువొజ్జల వెంకటేష్ తండ్రి కాసువొజ్జల కోటిలింగం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సహాయం అందజేసిన బీజేపీ కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ,రెడ్ క్రాస్ ఛైర్మెన్ డా.పెసరు విజయచందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సుర చందర్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్,మండల కోశాధికారి బత్తుల నాగేందర్,మాందాటి శ్రీకాంత్,మాదాసు చిరంజీవి,రామంచి చిరంజీవి,బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్,జక్కుల శ్రీకాంత్,దేవేందర్,శ్రీనివాస్ మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాషా పండితుల సంక్షేమమే పండిత పరిషత్ ధ్యేయం..

**-జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ కుమార్**
**-ఆర్ యు పి పి టి క్యాలెండర్ ఆవిష్కరణ**
**-ఆర్ యు పి.పి.టి.కామారెడ్డి డివిజన్ ఏర్పాటు**

**మేకార్తి దినపత్రిక**
భాషా పండితుల సంక్షేమమే పండిత పరిషత్ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను చెల్లించాలని ఇన్సర్వీస్ ఉద్యోగులకు టెట్ నుంచి మినహా ఇంపు ఇవ్వాలని భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నార్ల అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. కామారెడ్డి లోని వశిష్ట డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలుగు హిందీ ఉర్దూ భాష పండితుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి టి వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఆర్.యు.పి.పి.టి. కామారెడ్డి డివిజన్ కమిటీ ఏర్పాటు ఉపాధ్యాయ పండిత పరిషత్ కామారెడ్డి డివిజన్ కార్యవర్గాన్ని



ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడి గా సుదర్శన్ ప్రధాన కార్యదర్శిగా రాజయ్య ఉపాధ్యక్షుడు కార్యదర్శులుగా పుల్యానాయక్ రఫీ పంచశీల నర్సింలు చంద్రశేఖర్ శ్యాం కుమార్ ఉమాదేవి రాములు సంతోష్ రాజ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్ నిజామాబాద్ జిల్లా పండిత పరిషత్ అధ్యక్షులు ఎండి జమీలుల్లా ప్రధాన కార్యదర్శి రమణాచారి
రాష్ట్ర బాధ్యులు గంట్యాల ప్రసాద్ వంశీధర్ రవి కిరణ్ మంత్రి మధుసూదన్ శ్రీనివాస్ గఫూర్ శిక్షక్ అతిథులుగా పాల్గొన్నారు.తెలుగు హిందీ ఉర్దూ భాషా పండితులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ముత్యంపేట బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**మేకార్తి దినపత్రిక**
మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గ్రామంలో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బాలే భగవాన్, ఉపాధ్యక్షులుగా



ఎండి సుల్తాన్, కోశాధికారిగా పొనగంటి విష్ణువర్ధన్ ప్రధాన కార్యదర్శిగా చింతలతాడెం గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా జగిత్యాల అక్షయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూత్ సభ్యులు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓబులాపూర్ లో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు 'బజరంగ్ సేన యూత్ణ విరాళం

**మేకార్తి దినపత్రిక**
మల్యాల మండల పరిధిలోని ఓబులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముత్యంపేట (కొండగట్టు) బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ తమ ఉదారతను చాటుకుంది. ఆదివారం ఓబులాపూర్‌లో



జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొని, విగ్రహ ప్రతిష్టా కమిటీకి రూ. 10,000/- (పది వేల రూపాయల) నగదును విరాళంగా అందజేశారు.?ఈ సందర్భంగా బజరంగ్ సేన యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ.. భారతీయ వీరత్వానికి, ధర్మానికి ప్రతీక అయిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని తమ మండలంలో ప్రతిష్ఠించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తిని, స్ఫూర్తిని నింపే ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ సభ్యులకు, గ్రామస్తులకు బజరంగ్ సేన యూత్ అసోసియేషన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# భద్రాచలంలో ఘనంగా ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం.

**మేకార్తి దినపత్రిక**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని భగవాన్దాస్ కాలనీ లో నేషనల్ యూత్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ కాలనీలో ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భద్రాచలం సీఐ నాగరాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా సేవ్ భద్రాచలం యూత్ అనే సామజిక అవగాహన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. సీఐ నాగరాజు ఆటగాళ్లతో కొంచెం సేపు బాడ్మిటన్ ఆడి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తితో పాటు సమాజం పై అవగాహన పెంచే కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. భద్రాచలం పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మకం లేదా కొనుగోలు చేస్తే తన పర్సనల్ నంబర్‌కు నేరుగా సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గంజాయి బాధితుల కు రక్షణ ఫౌండేషన్ ద్వారా కౌన్సిలింగ్ అందించి తగిన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై స్వప్న మాట్లాడుతూ, మొబైల్ అడిక్షన్ కూడా యువత భవిష్యత్తుకు తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. సోషల్ మీడియా రీల్స్ వల్ల యువత తప్పుదారి పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి దూరంగా ఉండి క్రీడలు, చదువు ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని



సూచించారు. ఈ దిశగా రక్షణ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడతాయని ఆమె పేర్కొన్నారు. సమాజ అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్న డిపో యూత్ సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు,భూక్యా రంగ, చింతిర్యాల రవి, సున్నం భూలక్ష్మి, డా. మల్లేష్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, బత్తుల రమేష్, నరేందర్, బాలు, ఆనంద్, తాళ్ళ శివ, సున్నం వినోద్, కణితి నవీన్, యాలం సురేష్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

# మచ్చాపూర్‌లో ముగ్గుల పోటీలు

**మేకార్తి దినపత్రిక**



గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. గ్రామ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.
సంప్రదాయ హరిదాసు ముగ్గులతో పాటు ఆధునిక డిజైన్‌లు పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మలిచాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్, ఎంఈఓ రవీందర్, మాజీ ఎంపీటీసీ కంబాల కోటి, హర్జ తండా సర్పంచ్ ఆంగోతు వీరన్న, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు హాజరై మహిళలను ప్రోత్సహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. గ్రామ మహిళల ఐక్యత, ఉత్సాహం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సర్పంచుల సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**– ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిగ**

**మేకార్తి దినపత్రిక**
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొనయమాకుల వద్ద ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న పిలుపు మేరకు ఈ నెల 21న హైదరాబాద్ ఉప్పల్ భగత్ శిల్పారామంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల్లో గెలుపొందిన మాదిగ సర్పంచులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ సన్మాన మహోత్సవానికి వైద్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరవుతున్నారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా పరిధిలోని గీసుకొండ, దుగ్గొండి మండలాల నుంచి అధిక సంఖ్యలో మాదిగ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గీసుకొండ మండల నూతనంగా ఎన్నికైన సర్పంచులు కొమ్ముల కమల బిక్షపతి, జన్ను





దివ్యభారతి, ఉపసర్పంచ్ కోట ప్రమోద్‌తో పాటు దుగ్గొండి మండలానికి చెందిన సర్పంచులు అలిమ చిరంజీ, రేకింపల్లి సుజాత, రాంబాబు, గవిచర్ల సర్పంచ్ సదయ్య పాల్గొన్నారు. వీరందరిని జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ శాలువాలతో సత్కరించి, సన్మాన సభకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సురేష్, జిల్లా యువసేన అధ్యక్షులు కేదాసి ప్రేమ్ సాగర్, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగెల యాకోబు, దుగ్గొండి మండల అధ్యక్షులు గూడెం అమరేందర్, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, సంగెం మండల అధ్యక్షులు జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రహిత తెలంగాణ సాధిద్దాం

- అందరం కలిసి పనిచేసి, 2035 నాటికి లక్ష్యాన్ని చేరుకుందాం
- ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పేషెంట్లకు చికిత్స అందించేందుకు మరో 3 సెంటర్ల ఏర్పాటు
- ప్రతి పేషెంట్‌కు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామి



**మేకార్తి దినపత్రిక**

హైదరాబాద్:తెలంగాణను దేశంలోనే మొట్టమొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తలసేమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కమల హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లు, దేశ, విదేశాల నుంచి వచ్చిన డాక్టర్లు, ఇతర నిపుణులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపరమైన నిర్ధారణలు మాత్రమే కావని, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రక్తసంబంధీకుల మధ్య వివాహాలు (మేనరికం) చేసుకోవడం వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. దీనిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమని, నివారణే అత్యుత్తమ చికిత్స అని ఆయన పేర్కొన్నారు.

**త్వరలో మరో 3 సెంటర్ల ఏర్పాటు**

తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాధుల నియంత్రణకు, బాధితుల సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సహకారంతో మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో విజయవంతంగా ప్రతి గర్భిణీకి పరీక్షలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో డే కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, త్వరలో ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు.

**11 లక్షల మందికి స్క్రీనింగ్**

రాష్ట్రంలో సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించేందుకు ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పూర్తి చేశామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టెస్టులన్నీ ఫ్రీగా చేయిస్తాం తెలంగాణ హెల్త్ విజన్ 2047లో భాగంగా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని గుర్తుచేశారు. టీ---డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు చేయిస్తున్నామన్నారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను డయాగ్నస్టిక్స్ సెంటర్లలో ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఇంకా ఏవైనా టెస్టులు అవసరమైనా ఉచితంగా చేసేందుకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి పేషెంట్‌కూ పెన్షన్ అందిస్తాం నివారించగలిగే వ్యాధులతో ఏ చిన్నారి పుట్టకూడదని, అనారోగ్యం కారణంగా ఏ కుటుంబం పేదరికంలోకి వెళ్లకూడదన్నదే తమ ఆశయమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసి మిషన్ తలసేమియా ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే తలసేమియా పేషెంట్లు లేని తొలి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుదామన్నారు. తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లు అందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# పర్యావరణ అవగాహనకు సైకిల్ మారథన్

**మేకార్తి దినపత్రిక**



వరంగల్‌లో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జంగా గోపాల్ రెడ్డి నేతృత్వంలో పబ్లిక్ గార్డెన్ నుంచి కొత్తకొండ జాతర వరకు సైకిల్ మారథన్ నిర్వహించారు. ఈ యాత్రను విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ యాత్రలతో కాలుష్యం తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ప్రత్యేక అతిథి పీవీ మదన్ మోహన్ రావు సీనియర్ పౌరుల భాగస్వామ్యాన్ని అభినందించారు. సంఘం తరపున పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణపై ప్లకార్డులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సైకిల్ చోదకులు పాల్గొన్నారు.

# మనుగొండలో విషాద కుటుంబానికి అండగా అల్లం బాల కిషోర్ రెడ్డి

- మానవీయ నాయకత్వానికి నిదర్శనం

**మేకార్తి దినపత్రిక**



మనుగొండ గ్రామానికి చెందిన సరికీటీ దేవేందర్ అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్వగ్రామానికి చేరుకున్న అల్లం బాల కిషోర్ రెడ్డి మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, తన ఆత్మీయ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి, గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ లతో కలిసి మృతుడికి నివాళులర్పించారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబానికి "మీ బాధ మాదొ మీరు ఒంటరివారు కారు" అంటూ ధైర్యం చెప్పి, మాటలకే పరిమితం కాకుండా తన ఉనికితోనే అండగా నిలిచారు. అల్లం బాల కిషోర్ రెడ్డి చూపిన మానవీయ స్పందన, స్వగ్రామంపై ఉన్న అనుబంధం, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం గ్రామ ప్రజలను హృదయపూర్వకంగా ఆకట్టుకుంది. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచే నాయకత్వమే సమాజానికి నిజమైన బలమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనెమల్లారెడ్డి, కొనైమాకుల మాజీ సర్పంచ్ డోలే చిన్ని, గీసుకొండ గ్రామ ఉప సర్పంచ్ కోట ప్రమోద్, మనుగొండ గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ధనుర్మాస వైభవం సారే మహోత్సవం

- శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరంగనాథ
- గోదాదేవి నిత్య పూజలు

**మేకార్తి దినపత్రిక**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యుల నేతృత్వంలో శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిత్య పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాస విశిష్టతను చాటుతూ ఆలయంలో ప్రతిరోజూ గోదాదేవి పాశురాల పఠనం, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక అర్చనలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ పూజలతో ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా, గోవింద నామస్మరణతో మారుమోగుతోంది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం



ఉదయం కుడారై , సారే సమర్పణ మహోత్సవంను శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయ పద్ధతిలో గోదాదేవికి సారె సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాలా దీక్షదారులు, మహిళా భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు,పలకల మంజుల, భజన మండలి అధ్యక్ష కార్యదర్శులు పరికరాల వాసు మునుకుంట్ల సతీష్, టింగల్ కార్ సత్యనారాయణ రేవూరి జయపాల్ రెడ్డి,పాపని రవీందర్,నాగ బండి శివప్రసాద్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీసుకొండ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆదాయ-వ్యయాల వెల్లడీ

**మేకార్తి దినపత్రిక**



గీసుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా వచ్చిన ఆదాయ--వ్యయ వివరాలను దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల నుంచి రూ. 8,01,649 ఆదాయం లభించగా, ఏర్పాట్లకు రూ. 3,08,500 ఖర్చులు అయినట్లు తెలిపారు. ఖర్చులు మినహాయించగా రూ. 4,93,149 మిగులు నిధులు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతర కమిటీ వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు రామా కుమారస్వామి, బండారి నరేందర్, ఏనుగుల రాంరెడ్డి, పాకాల శ్రీనివాస్ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన భక్తులు, కమిటీ సభ్యులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్పల్లి పట్టణంలో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ద్యావనపల్లి రాజారాం : కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన :జువ్వాడి

**మేకార్తి దినపత్రిక**

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో పద్మశాలి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కోమిరెడ్డి విజయ్ ఆజాద్ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాలా జ్యోతి హాజరు అయినారు కాగా పద్మశాలి కుల సంఘ పెద్దలు పద్మశాలి కుల సంఘ భవన స్థలం గురించి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తో మాట్లాడగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఇదే రోజు ( ఆదివారం) పద్మశాలి కుల సంఘానికి స్థలం కేటాయించి ప్రోసిడింగ్ పేపర్ ను వెంటనే అందించినారు దీనితో మెట్పల్లి పట్టణ పద్మశాలి కుల సోదరులు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావును అభినందిస్తూ పొగడ్తలతో ముంచేశారు అనంతరం పద్మశాలి సంఘ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ధ్యావన పల్లి




రాజారాం ఆయన అనుచరులు జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి కుల సంఘ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ధ్యావన పల్లి రాజారాం వారి వెంట కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పద్మశాలి కుల సంఘం అభివృద్ధి కొరకు అందరి సహకారంతో అభివృద్ధిలో ముందు ఉందామని ఒకరికి ఒకరం సహకారం గా అభివృద్ధి చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరసలో నడిపిద్దామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పద్మశాలి కుల సంఘ సోదరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మేడారం జాతరలో మంత్రి సీతక్క మానవీయత

**మేకార్తి దినపత్రిక**



మేడారం జాతర ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదివారం పరిశీలించారు. సమ్మక్క--సారలమ్మ గద్దెలు, హరిత హోటల్ క్రాస్, ఊరట్టం క్రాస్, జంపన్నవాగు వద్ద స్నాన ఘట్టాలు, దుస్తులు మార్చుకునే గదులు, సర్కిల్ సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్‌తో కలిసి సమీక్షించారు. జంపన్నవాగు వద్ద పర్యటనలో తప్పిపోయిన చిన్నారిని గమనించిన మంత్రి సీతక్క వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి తల్లిదండ్రులను గుర్తింపజేసి చిన్నారిని వారికి అప్పగించారు. ఈ ఘటన భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జాతరలో పిల్లలు, వృద్ధుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా తప్పిపోయినట్లయితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక 'మిస్సింగ్ క్యాంపులు' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రతే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఉద్యమ పిలుపు

**మేకార్తి దినపత్రిక**




కార్మికుల హక్కులను కాలరాసేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు నూతన లేబర్ కోడ్‌లను తెచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ కోడ్‌లను అమలు చేయబోమని తీర్మానించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి కార్మిక సదస్సులో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, దశాబ్దాల పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసు ముసుగులో రద్దు చేస్తున్నారని ఆరోపించారు. నూతన చట్టాల వల్ల కనీస వేతనం, సెలవులు, నిరసన హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ నాలుగు కార్మిక చట్టాల రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com